సాక్షి
తెలుగు దినపత్రిక

# ప్రతి విద్యార్థికీ ఉద్యోగ అవకాశాలు

**• ఎస్వీ విద్యాసంస్థల అధినేత సి.సోమశేఖర్‌రెడ్డి • ఎస్వీఐటీలో ముగిసిన మెగా జాబ్‌మేళా**

**రాప్తాడు:** ప్రతి విద్యార్థికీ ఉద్యోగావకాశాలు కల్పించాలనే ధ్యేయంతో తరచూ తమ కళాశాలలో ప్రముఖ కంపెనీల జాబ్‌మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్వీ విద్యాసంస్థల అధినేత సి.సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన జైన్ యూనివర్శిటీ సహకారంతో దేశంలోని 20 ప్రముఖ కంపెనీలు శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే ఆయా రంగాల్లో నైపుణ్యంతోపాటు విషయ పరిజ్ఞానం, భావ వ్యక్తీకరణ అవసరమన్నారు. గత ఏడాది మార్చిలో మెగా జాబ్‌మేళా నిర్వహించి దాదాపు 2వేల మందికి ఉపాధి కల్పనకు దోహదపడ్డామన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు తాము ఊహించని విధంగా నిరుద్యోగులు హాజరయ్యారన్నారు. వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో 20 కంపెనీలతో ఇంటర్వ్యూలు నిర్వహించడం ఇది రెండోసారని గుర్తు చేశారు. జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా దాదాపు 3 వేల మంది హాజరయ్యారని చెప్పారు.

**అభ్యర్థులతో కళాశాల కిటకిట**

మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. 2015, 16, 17లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారితో పాటు ఫైనలియర్ విద్యార్థులు, డిగ్రీ పూర్తి చేసిన వారు దాదాపు 3వేల మంది హాజరయ్యారు. పెద్దసంఖ్యలో అభ్యర్థులు హాజరు కావడంతో కళాశాలలో మూడు ఫ్లోర్లు కిక్కిరిసిపోయాయి. వారిని లోపలికి పంపేందుకు దాదాపు 200 మంది వలంటీర్లు శ్రమించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా రాత పరీక్షలు, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉద్యోగాల అర్హత సాధించిన రెండు వేల మందికి ఆదివారం నియామక పత్రాలు అందజేయనున్నారు. కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన జైన్ యూనివర్షిటీ అసోసియేట్ మేనేజర్ సందీల్, సీనియర్ మేనేజర్ జయప్రకాష్, ప్రిన్సిపల్ టి.సూర్యశేఖర్‌రెడ్డి, కళాశాల ట్రెజరర్ రామసుబ్బమ్మ, వైస్ ప్రిన్సిపల్ సత్యశ్రీ, ఏవో మధుసూదన్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గౌసియా బేగం, పీడీ శ్రీనివాసులునాయక్ పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు పరిశీలిస్తున్న సి.సోమశేఖరరెడ్డి